# లేఖ



కౌటిత మల్లయ్య

ముఖం వేలాడేసుకుని కాళ్ళీడ్చుకుంటూ ఇంటికొచ్చి తాళం తీశాడు రామం... తలుపు తీసుకుని లోపలికెళ్తూ కాళ్ళ క్రింద పడ్డ లేఖను చేతిలోకి తీసుకున్నాడు.... ఫ్రమ్ అడ్రస్ చూసి ఆశ్చర్యపోయాడు... అది రెండు నెలలు తర్వాత సుశీల నుండి వచ్చిన లేఖ... డ్రెస్ కూడా మార్చుకోకుండానే... కనీసం కాళ్ళూ, చేతులూ కూడా కడుక్కోకుండానే ఆ గదిలో ఉన్న సోఫాలో కూర్చున్నాడు... ఉత్తరం చించి చదవడం ప్రారంభించాడు...

రామం ముఖంలో నిస్సహాయత... దుఃఖం... బద్దలవడానికి సిద్ధంగా ఉన్నట్టున్న తలను రెండు చేతుల్తో గట్టిగా పట్టుకున్నాడు... రెండు మూడుసార్లు చదివాడా ఉత్తరాన్ని... అతని కళ్ళ వెంట బొటా బొటా కారుతున్న నీటి బిందువులూ ఉత్తరాన్ని తడుపుతున్నాయి. కళ్ళు తుడుచుకుని మరోసారా లేఖను చదవసాగాడు రామం.

ఏ సంబోధనా లేకుండానే మొదలయిందా ఉత్తరం.

ఇన్నాళ్ళుగా మీరు నాకు తీరని మానసిక వేదననే కలిగించారు. నా జీవితానికి దుఃఖమే రాసి ఉంది కాబోలు... పుట్టింట్లో అల్లారు ముద్దుగా పెరిగిన నేను మీ చేతుల్లో పడి బాధల నుభవించాల్సిన కర్మలో పడ్డారు. మా అమ్మా నాన్నలతో ఒక్కమాట కూడా పడని నేను మీతో మాటలనిపించుకోవాల్సి వచ్చింది.... మిమ్మల్ని పెళ్ళి చేసుకుని నేనేం సుఖపడ్డాను...? మనిద్దరం కలిసి కాపురం చేయడం నా వల్ల కాదు... నా జీవితమే కష్టాలతో కూడుకుంది... అదీ మీ పాల బడ్డ కర్మానికి...

ఇక చదవలేకపోయాడా లేఖను... మలిచి టీపాయ్ మీదున్న పత్రికలో పెట్టాడు.... రామం ముఖంలో అంతులేని విషాదం... అతని హృదయంపై సమ్మెటతో బాదినంత నొప్పి...

"సుశీ ! నేను నీకు వేదన కలిగించానా... ? నీ సుఖమే నా సుఖంగా భావించాను... నువ్వే సర్వస్వంగా భావించాను... నువ్వన్న దానికల్లా ఒప్పుకున్నాను... వేరే స్త్రీని కన్నెత్తి కూడా చూడలేదు.... నువ్వు నన్నర్థం చేసుకోవడంలేదు సుశీ... ! కనీసం అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం లేదు... నా వల్ల దుఃఖం కలుగుతుందా ?...

ఎంత సులభంగా రాశావు సుశీ ! ఎలా రాయగలిగావమ్మా... ! ... దీర్ఘాలోచనలో మునిగిపోయాడు రామం...

పడక కుర్చీలో కూర్చున్నాడు. అతన్ని అంతులేని ఆలోచనా పరంపర కందిరీగల్లా చుట్టుకుంటున్నాయి.

"అన్నీ ఉన్నా సుశీలెందుకు అసంతృప్తిగా ఉంటుంది... ఎందుకు తనతో గొడవ పడుతుంది ? తానామెకేం లోపం చేశాడు... తన ప్రవర్తనలో ఎక్కడైనా లోపముందా... ? తనలో రాక్షసత్వం ఉం[illegible]... ? ఆమెను సంతృప్తిపరచడానికే తాను సర్వవిధాలా ప్రయత్నిస్తున్నాడు. అయినా ఎందుకు ఘర్షణలు జరుగుతున్నాయి. తినడానికి కూడా లేని బుచ్చమ్మలో ఉన్న సంతృప్తి కూడా సుశీలలో లేదు... లోపమెక్కడుంది... ? ఎక్కడ... ? తనను తానే ప్రశ్నించుకున్నాడు రామం...



సైన్స్ మాస్టారు తరగతి గదిలో పాఠం చెప్తుతూ ఆకాశంలో మెరిసే చుక్కలున్నాయి. వెలుగు నిచ్చే సూర్యుడు ఉన్నాడు. ఇళ్లలో వెలుగు విరజిమ్మే లైట్లు ఉన్నాయి. ఈ రెండింటికీ తేడా ఏమిటి? అన్నాడు పిల్లలందరిని ఉద్దేశిస్తూ.

ఆకాశంలో మెరిసే చుక్కల కాంతికీ, సూర్యుని కాంతికి బిల్లు కట్టక్కర్లేదు. లైన్‌మెన్ వాటిని కట్ చేసి పోతాడనే బెంగలేదు చెప్పాడు వెంకి.

లేచి మంచంలో పడుకున్నాడు... పరిపరి విధాలుగా ఆలోచిస్తున్న రామం మనసు గతంలోకి పరుగిడింది.... సుశీలతో తన పెళ్ళి పడుతున్న ఘర్షణ... తమ జీవితం... బుచ్చమ్మ భర్త ప్రవర్తన... ఆమె జీవితం... ఒక్కొక్కటే అతని మనోఫలకం ముందు సినిమా రీళ్ళల్లా తిరుగాడసాగాయి.

* * *

రామానికి పెద్దగా ఆస్తిపాస్తులు లేకున్నా పట్టణంలో మంచి బంగ్లా ఉంది... పైకొచ్చే అవకాశాలున్న మంచి ఉద్యోగముంది... మంచి స్థితిలోనే ఉన్న రామంకు పేదలపై సానుభూతి ఉంది... వాళ్ళ బాధలకు చలించే సహృదయముంది..... సుశీలది కొంత కలిగిన కుటుంబమే... ఆమె అందాన్ని చూసి ఆకర్షితుడై పెళ్ళి చేసుకున్నాడు రామం... ఆమెకు అందంతోపాటు అందగత్తెనని, డబ్బున్న కుటుంబం నుంచి వచ్చానని గర్వముంది...

పెళ్ళయిన రెండేళ్ళ వరకూ కొత్త మోజులో వాళ్ళిద్దరూ ఒకరికొకరున్నట్టుగానే బతికారు... సినిమాలు, షికార్లతో, స్కూటర్ మీద తిరగడాలతో ఎంతో సుఖవంతంగానే గడిపారు... తన గురించి తప్ప ఇతర విషయాల గురించి ఏ మాత్రం ఆలోచించడం సుశీల కిష్టంలేదు....

రామం బంగ్లా ప్రహరీ గోడకవతల ఓ చిన్న గుడిసెలో బుచ్చమ్మ భర్తతో కాపురం ఉంటుంది.... ఉన్న వాళ్ళిండ్లలో పాచి పనులు చేస్తూ తాగుబోతైన భర్తను ఇద్దరు పిల్లలను పోషిస్తుంది బుచ్చమ్మ...

క్రమక్రమంగా సుశీల నాగరికత మోజుతో మితిమీరి పోవడం గమనిస్తున్నాడు రామం... అదాతనికి బాధాకరంగానే ఉంది... భార్యను సమాజం గురించి కొంతైనా ఆలోచింపజేయాలనుకున్నాడు... లేకుంటే తమ మధ్య పెరుగుతున్న దూరం మరింత పెరిగే అవకాశముందనుకున్నాడు. ఆఫీసు నుంచి తిరిగొచ్చిన రామం భార్య ఆకారాన్ని చూసి అలాగే నిలుచున్నాడు.... స్లీవ్‌లెస్ జాకెట్టుతో, బొడ్డు క్రిందికి కట్టిన చీరతో అర్థనగ్నంగా ఉన్నట్టున్న భార్యను చూసి ముఖం చిట్లించాడు....

"సుశీ ! ఏమిటా బట్టలు... ? ఎంత అసహ్యంగా ఉన్నాయో చూసుకో... రామం మాటలు విని ముఖం ముడుచుకుంది సుశీల... కొద్ది క్షణాలాగి రోషంగా ఏమైందిప్పుడు ? మీకేం తెలుసునని మాట్లాడుతున్నారు ?... ఫ్యాషనబుల్గా డ్రెస్ చేసుకోవడం తప్పా... ?" అంది.

"ఏమిటి సుశీలా... ! ఒంటినిండా బట్టలేసుకోవడం అనాగరికతమవుతుంది... అర్థ నగ్నంగా బట్టలేసుకుంటే ఫ్యాషనవుతుందా ?... నా కిలాంటి విష్టముండదు..." కొంచెం కోపంగానే అన్నాడు రామం...

"మీరు మరీ పాత కాలపు మనిషిలా మాట్లాడుతున్నారు. క్లబ్బులో ఎంత మంది ఇలా డ్రెస్ చేసుకోవడం లేదు... ? నన్ను మరీ ముసలమ్మలా ఉండమని ఆదేశించకండి... నాకేమాత్రం స్వేచ్ఛయినా ఉండనివ్వండి" అంది సుశీల...


అని సూటిగా రామం హృదయానికే తాకేయి...

"సుశీ ! అసలు స్వేచ్ఛంటే ఏమిటో నీకు తెలుసా... ? స్వేచ్ఛనేది అసభ్యంగా డ్రెస్ చేసుకున్నంత మాత్రాన రాదు... స్వేచ్ఛనేది భావాలలో రావాలి... ఆత్మాభిమానంలో ఉండాలి... హక్కుల సాధనలో ఉండాలి... నీకిలా దుస్తులు ధరించడంతోనే స్వేచ్ఛ ఉందనిపిస్తే అలాగే ఉండు... ఈ విషయంలో నేనేం జోక్యం కలిగించుకోను..." అన్నాడు.

"మీ బి. సి. కాలం నాటి భావాలకో సెల్యూట్... నీ కెలా ఉండాలో తెలుసు..." అని విసురుగా అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది సుశీల...

రోజు రోజుకూ సుశీలకు స్నేహితురాళ్ళ సంఖ్య పెరుగుతుంది... దానికేం అభ్యంతరం

రాము ఆలస్యంగా స్కూలుకు ఎందుకు వచ్చావు? కారణం ఏమిటని మాస్టారు అడిగాడు. జాగ్రత్తగా నడవండి అని దార్లో అక్కడక్కడా బోర్డున్నాయి మాస్టారు. అందుకే మెల్లిగా జాగ్రత్తగా నడుస్తూ వచ్చాను చెప్పాడు రాము.



చెప్పలేదు రామం... క్లబ్బుల కెళ్ళడం ఎక్కువ య్యింది... దేనికీ అభ్యంతరం చెప్పలేదు... అనవ సర ఖర్చులు, అడంబరాలను చాటుకోవడానికి పెట్టే దుబారా రోజురోజుకూ పెరుగుతుంది...

"సుశీలా ! ... డబ్బున్నది అనుభవించడా నికే... నేను కాదనడంలేదు... డబ్బు ఖర్చు అవు తుందనీ నేను చెప్పడంలేదు... కానీ డబ్బును అనవసరంగా ఖర్చు చేయడం నాకిష్టంలేదు. ఈ క్లబ్బుల్లో, మహిళా మండళ్ళలో ఏవైనా ఉప యోగకరమైన కార్యక్రమాలు చేస్తే నువ్వెంత ఖర్చు చేసినా నాకు బాధలేదు... కానీ కేవలం ఎంజాయ్‌మెంట్ కోసమే అన్నట్టు నడిచే ఈ క్లబ్బుల ప్రయోజనమేమిటో చెప్పు... ? కృత్రిమా డంబరాల కోసం డబ్బును నీళ్ళలా ఖర్చు చేయ డం ఏం బాగుంటుంది...? స్త్రీల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పాటుబడే సంస్థలు కొన్నున్నాయి... నీకు సమాజ సేవ చేయాల నుంటే అందులో చేరు... ఇలాంటి వాటి కోసం డబ్బు తగిలెయ్యడం నాకిష్టంలేదు..."

రామం మాటలకు శివంగిలా లేచింది సుశీల.

"తలకుమాసిన కూటికి లేని స్త్రీలు చేసే దేశ సేవలు చేయడం నా కిష్టంలేదు... సేవ కోసం నేను క్లబ్బుల కెళ్ళడం లేదు... నా కిలాంటి క్లబ్బు లంటేనే ఇష్టం... మీ ఇష్టముంటే రండి లేకుంటే లేదు... నాకు మాత్రం అభ్యంతరం చెప్ప కండి..." అంది కోపంగా...

"సుశీలా... ! నువ్వు కోరుకున్న దానికంటే ఎక్కువ స్వేచ్ఛే నీకిస్తాను... అయినా ఇది నేను నీ కివ్వడమేంటి... ? నా ఉద్దేశ్యంలో స్త్రీ పురు షుడి కంటే ఎందులోనూ తక్కువ కాదు... నేను నిన్ను నువ్వని పిలుస్తుంటే నువ్వు నన్ను మీరని పిలుస్తున్నారు... ఈ తేడా నాకేమవసరం లేదు... అనవసర గౌరవం కంటే ప్రేమగా ఒకర్నొకరు నువ్వులతో పిలుచుకుంటేనే మంచిది... ఈ విష యం నీకు తెలియనే తెలియదు... అసలు స్వేచ్ఛంటే ఏమిటో కూడా తెలియకుండా పై పై మెరుగులనే స్వేచ్ఛనుకుంటున్నాను... నీ కంటూ వ్యక్తిత్వముండే స్వేచ్ఛను తీసుకొమ్మం టుంటే అనవసర ఆడంబరాలకు పోతున్నావు..."

"నాకు మీ లెక్చర్లూ వద్దు... మీరు చెప్పే ఆద ర్శాలూ, దేశ సేవలూ వద్దు... నా కిలా బతకడమే



ఆసుపత్రిలో ఓ రోగి పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. బతుకుతాడనే ఆశలేదు. అయితే తన ప్రయత్నంలో లోపం లేకుండా డాక్టర్ అన్ని పరీక్షలు చేసి మందులు ఇస్తున్నాడు. బాగా చీకటి అవడంతో ఇంటికి వెళ్లబోతూ మిమ్మల్ని రేపు ఉదయమే వచ్చి మళ్లీ చూస్తాను అన్నాడు రోగికి ధైర్యం చెప్తూ...

మీకేమండి నన్ను తప్పక చూస్తారు. నేనే మిమ్మల్ని చూడగలనో లేనో అన్నాడు రోగి.

ఇష్టం... దయ చేసి ఈ విషయంలో మీ జోక్యం వద్దు... మీ డబ్బు ఖర్చవుతుందనుకుంటే మా మాన్న దగ్గరి నుండి తెచ్చుకుంటాను... లేదా నా కట్నం డబ్బునుపయోగించుకుంటాను..."

తెగేసి చెప్పింది సుశీల...

భార్యను మెల్ల మెల్లగా మార్చుకోవచ్చునని తానే సర్దుకు పోతున్నాడు రామం...

ఓ రోజు ఆఫీసు నుంచి వచ్చిన భర్తతో —

"నాకు రెండు నెలల్నుండి ముట్టురావడంలే దండి..." అంది సుశీల...

"కంగ్రాట్యులేషన్స్ సుశీ... ! మనం అమ్మా నాన్నలు కాబోతున్నందుకెంతో సంతోషంగా ఉంది..." అని భార్యను కౌగిలించుకుని అప్యా యంగా ముద్దుపెట్టుకున్నాడు రామం...

భర్త సంతోషంతో ఏమాత్రం పాలు పంచుకో లేదు సుశీల... అతని కౌగిలిని విడిపించుకుని...

"నేను అబార్షన్ చేయించుకుంటాను..." అంది.

ఆ మాటలకు రామం హృదయం భగ్నమయిం డింది...

"ఎందుకు...?" అన్నాడు కోపంగా.

"మన కప్పుడే పిల్లలెందుకు... ? మనకు పిల్లల్ని కనే వయసేం దాటిపోలేదు కదా... ! పిల్ల లుంటే అన్నింటికీ ప్రతిబంధకమే... ఇంకో మూడు నాలుగేళ్ళ వరకూ మనకు పిల్లలొద్దు... " అంది సుశీల...

"పిల్లలుంటే ఏజాయ్‌కి ఆటంకమా... ? ఆ ఎంజాయ్‌మెంటేదో ఈ మూడేళ్ళుగా చేసింది చాలు... ఇదివరకే ఓసారి అబార్షన్ చేసుకు న్నావు... మళ్ళీ చేసుకోవడం నాకిష్టం లేదు... అసలు స్త్రీ జీవితానికి సంపూర్ణత్వ మెప్పుడొ స్తుందో తెలుసా... ? ఆమె తల్లయినప్పుడే... నా మాట విని ఆ ఆలోచన వదులుకో... ఇప్పుడిలా చేస్తే మనం కావాలనుకున్నా పిల్లలు కలుగకపో వచ్చు... అలాంటి కేసులెన్నో ఉన్నాయి... నా మాట విను..." అన్నాడు రామం......

"నా కప్పుడే పిల్లలవసరం లేదు... ఇప్ప ట్నుంచీ వాళ్ళతో జంజాటం నేను భరించలేను... మీవి పాత బుద్ధులు... నేను అబార్షన్ చేయించు కుంటాను..."

ఆ మాటలతో కాగ్రహోదగ్రుడై లేచాడు రామం...

"నా వేమో పాత కాలపు బుద్ధులు... నువ్వేమో నవనాగరికురాలివి... నాగరికత వేషంతో రాదు... ప్రవర్తనతో తెలుస్తుంది... చేసే పనులతో తెలుస్తుంది. క్లబ్బులు, సినిమాలు, షికార్లకెళ్ళడం నాగరికత... పేద వాళ్ళను హీనంగా చూడడం నాగరికత... పిల్లల్ని కనడం అనాగరికత... ఇదేనా నువ్వు నీ క్లబ్బు సంస్కృతి ద్వారా నేర్చుకున్నది ?" అన్నాడు ఆగ్రహంతో.

"మీ రెన్నైనా చెప్పండి... నేను అబార్షన్ చేయించుకుంటాను" అని లోపలికి వెళ్ళిపో యింది సుశీల.


ఆ రాత్రి భార్యాభర్తలెవరూ భోజనం చేయ లేదు. ఉదయం భార్యకెన్నో విధాలుగా చెప్పి ఆఫీసుకెళ్ళాడు రామం... అర్జెంటుగా మిత్రు రాలి ఊరెళ్తున్నానని భర్తకు ఫోన్ చేసి వెళ్ళిపో యింది సుశీల... వారం రోజుల తర్వాత తిరిగొ చ్చిన భార్య ముఖంలోని మార్పుకు కారణమడి గాడు రామం.... తాను అబార్షన్ చేయించుకు న్నానందామె...

పిల్లలు కలిగితేనైనా ఆమెలో మార్పు వస్తుం దని ఊహించిన రామంకు ఆ వార్త అశనిపాతమే అయ్యింది... భార్యనెప్పుడూ కఠినంగా కూడా మందలించని రామం సుశీల చెంపపై రెండు దెబ్బలేశాడు... ఆమె నానా గొడవ చేసి భర్త లేని సమయం చూసి పుట్టింటికెళ్ళిపోయింది... రెండు నెలల తర్వాత ఆమె తండ్రి వెంటబెట్టుకొ చ్చాడామెను...

(తరువాయి వచ్చే వారం)

గంట నుంచి డయల్ చేస్తున్నా సమాధా నమే ఇవ్వడంలేదు. నేను ఎవరినో తెలుసా? కోపంగా అన్నడు వెంకటేశ్వర రావు పిచ్చాసుపత్రి నుంచి మాట్లాడుతూ.

మీరు ఎక్కడి నుండి ఫోన్ చేస్తున్నదీ తెలుగు గదా! మీరెవరో తెలియకపోతే నేం! చెప్పింది ఆపరేటర్.



# తేడా

కాటువ మల్లయ్య



(గత సంచిక తరువాయి)

ఆమెలో క్రమక్రమంగా మార్పు తీసుకు రావాలని, సామాజిక కార్యక్రమాల పైకి ఆమె మనసు మరలేలా చేయాలని ప్రయత్నిస్తున్నాడు రామం... అందుకు విరుద్ధంగా ఆమెలో ధనస్వామ్య నాగరికత ప్రభావం చూపుతూనే ఉంది. పిల్లలయింతర్వాత క్లబ్బుల కెళ్ళడం, స్లీవ్‌లెజ్ జాకెట్లు తొడగడం లాంటివి కొన్ని తగ్గినా తనను తాను ఇతరులతో పోల్చుకోవడం మొదలైంది. డబ్బుతో చేయలేనిది లేదన్న భావం ఆమెలో బలపడుతుంది. బాగా సంపాదించడం, హోదాగా బతకడం జీవిత లక్ష్యాలుగా భర్తను మరింత సంపాదించమని వేధించడం మొదలైంది.... ఆమెలో రోజు రోజుకూ అసంతృప్తి పెరుగుతుంది... ఆమెను తృప్తి పరచడానికి సాధ్యమైనన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నాడు రామం... ఓ రోజు ఆఫీసు నుంచొచ్చిన భర్తను వెనకేసుకుని గారాలు పోతూ...

"ఏమండీ ! ... మనం కారు కొనుక్కుందాం" అంది సుశీల...

ఆమె కౌగిలిలోని ఆంతర్యం అప్పుడర్థమైంది రామంకు...

"సుశీ... ! మనకు కానవసరం అంతేముందిప్పుడు... ? కారెందుకు చెప్పు... ?" అనునయంగా అన్నాడు రామం...

"నీకు తెలిసిన వాళ్ళందరికీ కార్లున్నాయి... వాళ్ళ ముందు నాకు తలవంపులుగా ఉంది... కారు తప్పకుండా కావాలి మనకు..."

"సుశీలా ! ఎవరితోనో పోల్చుకోవడం మానుకోవాలి మనం... మనకు పెద్దగా ఆస్తిపాస్తులు లేవు... అట్లని కోరుకునే స్థితిలో లేమనికాదు... అయినా దాని అవసరమిప్పుడేంటి... ? మీ మహిళా మండలుల వాళ్ళు కార్లు, షికార్లు, క్లబ్బుల గురించితప్ప మరేం ఆలోచించరా... ? అందుకే వీళ్ళతో కంటే సమాజాన్ని గుచ్చి పట్టించుకునే మహిళా సంఘాలతో సంబంధాలు పెంచుకుంటే కొంతైనా ఉప




యోగకరంగా ఉంటుందని చెప్పాను..."

"మీ ఉపన్యాసాలు వినే వోపిక నాకు లేదు.... దేశ సేవ చేసే వోపికా లేదు... మీ పిసినారి బుద్ధిని చాటుకోవడానికి ఇవన్నీ చెబుతున్నారు. ఇంత సంపాదిస్తున్నా మీకు కారు కొనడం కష్టవమవుతుందా...? నా రాతే పాడు రాతా... మీలాంటి వారి కిచ్చి నా గొంతుకోశారు మా వాళ్ళు..." అంది విసురుగా సుశీల ...

అలిగి పడుకుంది... కారు కొనడం విషయంలో నానా రభస చేసింది. ఆ తర్వాత కారు కొనక తప్పలేదు రామంకు..

కారు ఢీకొనడంతో సమస్యలేం తగ్గలేదు రామంకు... సుశీలలో అసంతృప్తి తగ్గలేదు... భవన ముంటే ఆకాశ హర్మ్యాల గురించి కలలు కనడం ... అలాంటి వాళ్ళే అదృష్టవంతులనడం జరుగుతూనే ఉంది. రామం ఆమెతో సర్దుకుపోతూనే ఆమె కొంతైనా తన గురించి కాక సమాజం గురించి ఆలోచింప జేయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాడు...

పడక గదిని ఎయిర్ కండిషన్డ్ చేయించాలని పట్టుబట్టింది సుశీల...

"సుశీ... ! జీవితాంతం ఇలా ఏదో ఒకటి కొనుక్కోవాలనడం, గొడవలు పడడమేనా... ? కోర్కెలుండడం తప్పు కాదు... కాని వాటికి ఓ పరిమితం అంటూ ఉండాలి... ఏ వస్తువైనా మనకెంత వరకవసరమన్న దాన్ని ఆలోచించాలి... మన దేశంలో ఎంతో మంది జనాలు చలిలో, వానలో, ఎండలో ఉండడానికి నీడైనా లేక బాధపడ్తున్నారు... మన బంగ్లా ప్రక్కనే ఉన్న బుచ్చమ్మను చూడు... ఆమె కుటుంబాన్నొకసారి పరిశీలించు... ఎముకలు కొరికే చలిలో గజగజా వణుకుతూ కప్పుకోవడానికి బట్టలైనా సరిగ్గాలేకలిఫాఫాల వలె ముడుచుకుని పడుకుంటారు వాళ్ళు. నిప్పులు కక్కే ఎండల్లో ధారాపాతంగా కారే చెమటతో ఉక్కపోతతో బతుకుతారు.... ఇక వానాకాలంలో అయితే వాళ్ళ పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంటుంది. ఇల్లంతే ఉరుస్తుంటే గిన్నెలు, తప్పేలాలు అమర్చలేక డాన్స్ చేస్తుంటారు... ఇంటి చుట్టూ మురికి... ఇవన్నీ వాళ్ళు కోరుకున్నవేం కాదు... వాళ్ళకు లభించినవి... ఇవన్నీ రోజూ మనం చూస్తున్నవే. అయినా మనం ఏం కొంచెం కూడా ఇతర్ల గురించి పట్టించుకోవడంలేదు. మనకు కూలరుంది చాలదా ... ? ఏర్ కండిషనర్ అవసరమేంటో చెప్పు... సుశీ ! బుచ్చమ్మలా ఉండమని కోరుకోవడం లేదు. కానీ అలాంటి వాళ్ళ గురించి కూడా కొంతైనా ఆలోచించమంటున్నాను... ఏ వస్తువైనా ఎంత ధరగలదైనా మన అవసరాలను బట్టి కొనుక్కోవాలి కానీ ఆడంబరాల కొరకు కాదు..."

భర్త మాటలకు ఆగ్రహంతో లేచింది సుశీల...

"గా దరిద్రపు ముండతో నాకేం పోలిక... ఇంట్లో కేవస్తువు కొనమన్నా ఏదో నీతి బోధ... ఛీ... నా కర్మకొద్దీ దొరికారు మీరు... మా అమ్మా—నాన్నలు నా కింత విషమిచ్చినా బాగుండేదీ పెళ్ళి చేయడం కంటే..." ఏడుస్తూ అంది సుశీల...

నాలుగైదు రోజులు వాళ్ళ మధ్య మాటలు లేవు... సుశీల కొపాన్ని పోగొట్టడానికెన్నో విధాలా ప్రయత్నించాడు రామం... అయినా గదిని ఎయిర్ కండిషన్డ్ చేయించక తప్పలేదు...

కన్స్యూమరిజం ప్రభావం విపరీతంగా ఉంది సుశీలపై... దానికితోడు తమకేది కావాలో తెలియకున్నా ఎవరేది చెబితే అది కావాలని పట్టుబట్టడం చేస్తూనే ఉంది... ఎన్నున్నా ఆమెను అసంతృప్తి వెంటాడడం రామంకు బాధాకరంగా ఉంది. ఆమెను మార్చడానికి తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు రామం...

ఓ రోజు రామం ఇంటికొచ్చేసరికి సుశీల కిటికీలోంచి బుచ్చమ్మ గుడిసె దిక్కు చూస్తుండడం గమనించాడు... ఆమె భర్త బాగా తాగొచ్చి భార్యను వాకిట్లో చావబాదుతున్నాడు... బుచ్చమ్మ వెక్కి వెక్కి ఏడుస్తుంది. పిల్లలు భయం భయంగా చూస్తూ ఏడుస్తున్నారు.

సుశీల భుజంపై చేయేశాడు రామం... ఆమె ఉలిక్కిపడింది...

"సుశీ ! ఏంటి గుడి దిక్కు తదేకంగా చూస్తున్నావు... ! అలాంటిది కావాలా... ?" అన్నాడు నవ్వుతూ రామం...

"నా మీద చేయిపడితే మీరుండరు... నేనుండను... వాళ్ళు అలగాజనం... అలగా బుద్ధులు..." అంది సుశీల.

తెల్లవారి అంతకు ముందేం జరగనట్టుగా పనికి వచ్చిన బుచ్చమ్మను చూసి వాళ్ళాశ్చర్యపోయారు.

"ఏం బుచ్చమ్మా ! నిన్న నీ భర్త ఎందుక్కొడుతున్నాడు ?" అడిగాడు రామం...

"తాగడానికి పైసలియ్యాలట... పాచి పనులు చేసుకుంటూ సంసారం వెళ్ళదీస్తుంటే వానికేమేర్పడుతలేదండీ... ఎక్కడో గోదావరి జిల్లాల నుంచి ఇక్కడికి వచ్చామండి బతకడానికి... వాని సంపాదనే కాకుండా నా డబ్బుల్లోని కూడా తాగుతాడట బాబుగారు... ఇంకేం చేయాలండి..." అంది బుచ్చమ్మ...

"ఆ వెధవలతో ఎలా కాపురం చేస్తున్నావు బుచ్చమ్మా ... అంత హాయిగా ఎలా ఉండగలుగుతున్నావు...?" అంది సుశీల.

"ఏం జెయ్యమంటారండీ... ? కట్టుకున్నంక తప్పుద్దామరి... ? వాడు మంచోడేనండి... నన్ను మంచిగానే చూసుకుంటాడు... తాగుడలవాటే పాడుచేస్తుంది...

బుచ్చమ్మ వెళ్ళిపోయిం తర్వాత భార్యను దగ్గరకు పిలుచుకున్నాడు రామం...

"సుశీ ! బుచ్చమ్మ మాటలు విన్నావు కదా... ! ఆమె సంసారం సంగతీ చూస్తున్నావు... నేను బుచ్చమ్మ భర్త అమానుష ప్రవర్తనను సమర్థించడంలేదు... భర్త తాగొచ్చి తన్నినా బుచ్చమ్మ కిక్కురుమనకుండా ఉండడం సరైంది అనడం లేదు... అవసరమైతే స్త్రీ తిరగబడి భర్తకు బుద్ధి చెప్పాలి... ఇవన్నీ వదిలేద్దాం... తన సంపాదనతో సంసారాన్నిదుచుకొస్తున్న బుచ్చమ్మతో ఎంత సహనం ఉంది... ? ఆమె తన సంసారం కోసం ఎంత బాధ్యత తీసుకుంటుంది ?... అన్నీ ఉన్నా మన సంసారంలో కలతలెందుకొస్తున్నాయి... ? కనీసం బుచ్చమ్మలో ఉన్న సంతృప్తినయినా నీతో నాకు కనపడడంలేదు. మనం సుఖపడాలంటే నీలోని అనవసర అసంతృప్తిని దూరం చేసుకోవాలి ...?"

భర్త మాటలకు తొక తొక్కిన త్రాచులా లేచింది సుశీల...

"అన్నీ కూలీ బుద్ధులు... కొంచెం పనులు... మాటలు... తేప తేపకు నన్నా దరిద్రపు



ముండతో ఎందుకు పోలుస్తారు... ? బుచ్చమ్మపై అంత ప్రేముంటే దాన్నే పెళ్ళి చేసుకోలేక పోయారా ... ? లేకుంటే అలాంటి కూలి దాన్ని కట్టుకుంటే సరిపోయేది కదా ?... మీరు పెట్టింది తినుకుంటూ తన్నినా, గుద్దినా పడుకుంటూ ఉండేది... ఛీ... దిక్కుమాలిన సంసారం..." అని గొడవ చేసి పుట్టింటి కెళ్ళిపోయింది సుశీల...

కొద్ది రోజుల తర్వాత రామం పోయి నచ్చ జెప్పి తీసుకొచ్చాడు... సాధ్యమైనంత వరకూ భార్య మనసు నొప్పించకూడదనుకున్నాడు. సాధ్యమైనంత వరకలాగే ప్రయత్నిస్తున్నాడు... స్నేహితురాళ్ళు క్లబ్బులకెళ్ళడం తగ్గినా విపరీతంగా వస్తువులు కొనడం, ఇతరులతో పోల్చుకుంటూ అసంతృప్తి చెందడం, తనకంటే పై వాళ్ళతో చూసుకుంటూ ఇంట్లో మనశ్శాంతి లేకుండా చేస్తూ భర్తను కించపరచడం చేస్తూనే ఉంది సుశీల... ఇంటిని శుభ్రంగా ఉంచే పేరు మీద పిల్లలను దండనకు గురి చేస్తూ గొడవలు సృష్టిస్తుంది...

ఎన్ని విధాల ప్రయత్నించినా ఆమెలోని అసంతృప్తిని దూరం చేయలేకపోతున్నాడు రామం.... ఆ ప్రభావం పిల్లలపై పడుతుందన్న ఆందోళన ఉన్నా ఏమీ చేయలేకపోతున్నాడు...

అయిదు వేల రూపాయలు పెట్టి కొనుక్కొచ్చిన పట్టు చీర బాగాలేదని రామంతో గొడవపడింది సుశీల...

"సుశీలా ! అసలు నీకేం కావాలో నీకు తెలియదు... అన్నీ ఉన్నా నీకింత అసంతృప్తిగా ఉండడం నాకు వింతగానే ఉంది... డబ్బుతోనే అన్నీ వస్తాయనుకోవడం నీ భ్రమే... ఏమీ లేకున్నా బుచ్చమ్మ సంసారంలోని సుఖం కూడా మన సంసారంలో లేదు... తృప్తి, సుఖం అనేవి మానసికమైనవి... ఎన్ని విధాల చూసినా నీ కంటే ఆ బుచ్చమ్మే నయం..." అన్నాడు కోపంగా రామం...

"అయితే దాన్నే ఉంచుకోండి..." అని పిల్లలను తీసుకుని వెళ్ళి పోయింది సుశీల...

ఈ రెండు నెలలుగా ఈ సమస్యకు పరిష్కారం కోసం ఆలోచిస్తూనే ఉన్నాడు రామం...

★ ★ ★ ★

ఇప్పుడు సుశీల నుండి ఈ ఉత్తరం...

మంచంలోంచి లేచి కూర్చున్నాడు...

కలం కాగితం చేతిలోకి తీసుకున్నాడు



ఇన్‌స్పెక్టర్ : రోడ్డు మీద వెయ్యి రూపాయిలున్న పర్సు దొరికిందా నీ నిజాయితీకీ ఎంతో గర్విస్తున్నా రా... కూర్చో... మాతో బాటే కాస్త బిర్యాని తిని వెళుదువు గానీ.

రామం...

ప్రియమైన సుశీకి !

మన పెళ్ళయి పది సంవత్సరాలు కావస్తున్నా మన మధ్య ఇంకా ఇలాంటి ఘర్షణ జరుగుతుండడం బాధాకరంగానే ఉంది... నా గురించి నేను ఆత్మ పరిశీలనం బాగానే చేసుకున్నాను... ఇంకెలా మారాలో నాకర్థంకావడం లేదు.... వ్యక్తిత్వమున్న జంటతో ఘర్షణ, అభిప్రాయ భేదాలు రావడం సహజమే అయినా ఏదో విధంగా సర్దుకుపోవడం జరగాలి... అలా జరగనప్పుడు చాలా సంసారాలు కూలిపోతాయి... ఈ పది సంవత్సరాల్లో నూటికి నూరు శాతం నేనే సర్దుకుపోవడం తప్ప నువ్వు దిగివచ్చిందెప్పుడూ లేదు... నా సంసారం నిలబెట్టుకోవడానికి దీన్ని నేను అవమానంగా భావించడం లేదు. ఒక్కసారి నువ్వు ఆత్మపరిశీలన చేసుకుంటే మన మధ్య గొడవ లొచ్చే అవకాశమే లేదు...

మన దేశంలోని ఎంతోమందికన్నా మెరుగైన ఆర్థిక పరిస్థితిలో ఉన్న మన సంసారంలోనూ గొడవలు రావడం విడ్డూరమే... మంచి జీతంతో మధ్య తరగతి కంటే ఎగువ స్థాయిలో బతుకుతున్నా నీకు తృప్తిలేదు... ఇతరులతో అంటే మన కంటే ఉన్నత స్థితిగల వాళ్ళతో పోల్చుకుని నీ అసంతృప్తిని మరింత పెంచుకుంటున్నావు... ఇలా అయితే జీవితంలో సుఖం ఉండదు... డబ్బుతోనే అన్నీ లభిస్తాయనుకునే నీకు డబ్బుతో కూడా లభించని వెన్నున్నాయో ఇప్పటికైనా అర్థమైతే మంచిదే...

నువ్విలా బతుకుతున్నావో ఒక్కసారాలోచించుకో... కేవలం కుటుంబం... కుటుంబమంటూ... డబ్బు డబ్బంటూ... ఇల్లంటూ... స్వసుఖాలంటూ... ఇదే కదా బతుకు... ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం మంచిదే... కానీ శుభ్రత పేరు మీద పొద్దంతా ఊడుస్తూ, తడుస్తూనో, పని మనుషులతో చేయిస్తూనో గడిపితే అది జీవితమవుతుందా... ? ఇంట్లో ఒక్క నీటి చుక్క పడినా, మరకపడినా పిల్లల వీపులను బద్దలు చేస్తే ఎలా ఉంటుంది... చెప్పు... నువ్వీమధ్యే చాలా కాలాన్ని ఇంటి పరిశుభ్రత విషయంలోనే వృధా చేస్తున్నావు... ఇంటి పనులు ముగించుకుని మంచి పుస్తకాలు చదవడంలోనో, మరి దేంట్లోనో సమయాన్ని వినియోగిస్తే ఎంత బాగుంటుంది ... ? ఇలా ఎన్నిసార్లు చెప్పినా నా మాట పట్టించుకున్నావా... ?

ఇంట్లోకి కావాల్సిన సామానంతా కొనుక్కోవాల్సిందే... కానీ వాళ్ళింట్లో అదున్నదని, వీళ్ళింట్లో ఇదున్నదని అవసరమున్నా లేకున్నా కొనుక్కుని ఇంటినో, సామాన్ల దుకాణంలా మార్చడం ఏం బాగుంటుంది చెప్పు... ? నువ్వలాగే మార్చావు కదా ! వద్దంటే ఘర్షణ పడ్డావు...

ఇలా రాసుకుంటూ పోతే ఎన్నైనా రాయొచ్చు. ... అవన్నీ నీకు తెలియనివేం కావు.... రోజూ పోట్లాడుకుంటూ పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దు.... దయచేసి నన్నర్థం చేసుకుని ఆత్మ పరిశీలన చేసుకో... నీకున్న చదువును, విజ్ఞానాన్ని కనీసం మన కుటుంబం, మన పిల్లల కోసమన్నా ఉపయోగించు...

కొంచెమైనా సామాజికపరమైన ఆలోచనలుంటే ఇలాంటి ఘర్షణలు రావన్నది నా అవగాహన.... నువ్వు కూడా ఒక్కసారి ఆలోచించు...

ఉదాహరణగా బుచ్చమ్మ పేరెత్తితేనే నువ్వు గొడవ పెట్టుకున్నావు... కానీ, అన్ని రకాల వసతులుండే మనం ఏం లేకున్నా బుచ్చమ్మ వాళ్ళలా కూడా సంతృప్తిగా ఎందుకుండలేకపోతున్నామో ఆలోచించు... ఈ తేడాకు గల కారణాల గురించి ఆలోచించు... డబ్బుతో మాత్రమే అన్నీ వస్తాయన్న నీ ఆలోచనను మార్చుకుంటే నీ సమస్యలకు పరిష్కారం సులువుగానే లభిస్తుంది...

ఈ లేఖ చదివి బాగా ఆలోచించుకుని నువ్వే నిర్ణయం తీసుకున్నా నా కిష్టమే... మన సంసారం కూలగొట్టుకునే నిర్ణయం మాత్రం తీసుకోవని ఆశిస్తూ...

నీ భర్త

రామం

విడాకులు ఎందుకు అడుగుతున్నావమ్మా అడిగాడు జడ్జి. "ఆయనకి గుర్రప్పందాల పిచ్చి" కనీసం మా పెళ్ళి రోజు కూడా గుర్తు లేదానకి పచ్చి అబద్ధం మా పెళ్ళి రోజూ నాకు బాగా గుర్తు . ఆరోజే కదా 12 వ నెంబర్ గుర్రం రేసులో గెల్చింది నేను.

